రాగం : తాళం : గానం :

రచన : ఓలేటి శ్రీనివాసభాను సంగీతం : కె. రామాచారి

# 95. కొమ్మా

ప || కొమ్మా కొమ్మా చిగురులు వేయమ్మా

పచ్చదనంతో పండుగ చేయమ్మా

నింగీ నేల నీరూ గాలి – కడిగిన ముత్యం కావాలమ్మా || కొమ్మా ||

చ || 1 పొగలు సెగలు వాతావరణం – ఎంత దారుణం ప్రతీరోజూ రణం

ముసిరే వ్యాధుల ముంచే బాధల మూలం

కాలుష్యభూతం – కావాలి అంతం

చీకూ చింతా మాపాలమ్మా – తోటలు కట్టే తోరణం || కొమ్మా ||

చ || 2 ముంగిటిలో ముచ్చటైన మొలక

గారాల చిలక జాబిల్లి తునక

పెరగాలి విరబూయాలి – ప్రతి మొక్క

పన్నీటి చుక్క పరువాల రెక్క

చెట్టు పట్టాలు వేయాలమ్మా – చెట్టూ చేమ ఎంచక్కా || కొమ్మా ||

చ || 3 గుబురుల మాటున వినిపించాలి – కుహూ కుహూ

కోటి పాటల కొలువు కోయిలమ్మ నెలవు

ఝుమ్మని తుమ్మెద విందులు సాగే రేవు

అందాల పూవు – చిందాలి మధువు

పరవశించి పోవాలమ్మా పరిసరాలతో ఇకనీవు || కొమ్మా ||

LITTLE MUSICIANS ACADEMY LMA INDIA Since 1999